# అపరాధపరిశోధకులు

కథానిక

పెద్దపెద్ద నగరాలలో ఒక మనిషి ఒకొ్కక్కప్పుడు దీపం ఆరిపోయినంత అకస్మాత్తుగామాయం కావటం అతి సహజం. ఇక పోలీసుల పని పోలీసులూ, డిటెక్టివ్‌ల పని డిటెక్టివ్‌లూ ప్రారంభిస్తారు. నగరాన్నంతా వలవేసిగాలిస్తారు; ఎక్కడెక్కడి వేలిముద్రలూ వెతికి పట్టుకొచ్చి ఆ మనిషికోసం పడరానిపాట్లు పడతారు. ఆ మనిషి ఏ అడవిలోనో, ఏ గుహల్లోనో కూర్చుని పత్రికలు చదివే వాళ్లనీ, పోలీసు డిపార్టుమెంటునీ కంగారు పరుస్తారు. వాడే దొంగ అయి తిరిగి ఇంకో చోట ప్రత్యక్షమై, దొంగతనాలు చేయటం చేస్తూవుంటాడు. పోలీసులూ, డిటెక్టివ్‌లూ ఇంకో వాడిలాంటి అమాయకుణ్ణి ఏ హోటల్లోనో, నది వొడ్డునో గట్టిగా పారిపోకుండా పట్టుకుని జైల్లో వెయ్యటమూ సహజమే.

మేరీస్నైడర్ అనే ఆమె కేసు ఒకరకంగా చాలా కుతూహలం కలిగించగలకథ. పశ్చిమకోస్తానించి తిరిగి న్యూయార్క్ వొచ్చిన మీక్స అనే తల నెరసిన అతను, తన చెల్లెలు మిస్సెస్ మేరీ స్నైడర్‌ని వెతుక్కుంటూ బయల్దేరాడు. ఆమె న్యూయార్క్ నగరంలో అతి జన సమ్మర్ధమైన ఒక ప్రదేశంలోగల ఇరుకు కొంపలో ఉంటూ ఉండేదని తెలిసి అక్కడికెళ్ళాడు.

అక్కడికెళ్ళి అడిగితే ఆమె ఒక నెలక్రితం ఆ కొంపను ఖాళీచేసి వెళ్ళిపోయిందనీ, ఆమె కొత్త అడ్రసు ఎవరూ చెప్పలేరని తెలిసింది.

మీక్స బయటకు వచ్చి రోడ్డు ప్రక్కనే నుల్చున్న పోలీసుజవానుతో తనకు ఏర్పడ్డ జటిల సమస్యను వివరించాడు.

“నా చెల్లెలు చాలా పేదరాలు. ఆమెను కనుక్కోవాలి. నేను ఇటీవల పడమట ఒకసీసపుగనిని కనుక్కున్నాను. దాంట్లో బాగానే డబ్బు పోగు చేశాను. నా చెల్లెలు కూడా నా ఆనందంలో భాగం పంచుకునేట్టు చేద్దామని వస్తే, ఆమె కనపడలేదు. ఆమెకోసం పత్రికల్లో ప్రకటించటం వ్యర్థం. ఎందుకంటే ఆమెకు చదువురాదు.”

పోలీసు ఇదంతావిని మీసం మెలేస్తూవుంటే మీక్స “ఇంకెందుకు మన చెల్లెలు దొరికినట్టే” అని సంతోషిస్తూ ఉప్పొంగిపోయాడు. పోలీసువాడు మీసం మెలెయ్యటం పూర్తిచేసి! “ఇదిగో మీరీ సరాసరి కాలవకట్ట రోడ్డుకి వెళ్ళండి. అక్కడ ఓ లావాటి ముసలమ్మ ఉంది, ఆమెకి ఈ పరిసరం అంతా క్షుణ్ణంగా అవగతమే. ఆవిడ మీ చెల్లెల్ని గురించి వెంటనే చెప్పేస్తుంది. లేదా పోలీసు హెడ్ క్వార్టర్సుకి వెళ్ళండి. అక్కడ గస్తీజవాన్లు మీ చెల్లెల్ని వెతికిపెట్టగలరు” అన్నాడు తాపీగా.

పోలీస్ స్టేషనులో మీక్స కోసం పని అతి చురుకుగా సాగింది. అతని చెల్లెలి ఫోటోను అన్ని స్టేషనులకూ పంపించారు, అందరికీ హెచ్చరికలు పంపబడినవి. మల్బరీ వీధిలో ఉండే డిటెక్టివ్ మాలెన్స్ ఈ ప్రత్యేక కేసులో నియమింపబడ్డాడు కూడాను.

డిటెక్టివ్ మాలెన్స్ మీక్సను పక్కకు పిల్చి “ఆ మీసం గొరిగించి జేబునిండా చుట్టలు నింపుకొని, వాల్డ్‌రాఫ్ కేఫ్(హోటలు)లో మధ్యాన్నం మూడుగంటలకి కలుసుకో. ఆ... ఇదేమంత గొప్ప విషయం కాదులెండి. దీనిలో పరిశోధన చెయ్యవలసినంత కష్టం ఏమీలేదు” అన్నాడు.

ఆ ప్రకారమే మధ్యాన్నం మూడు గంటలకు ఆ కేఫ్‌లో మాలెన్సును మీక్స కలుసుకున్నాడు. ఒక బుడ్డి వయిన్ త్రాగిన మీదట డిటెక్టివ్ మీక్సను అతని చెల్లెల్ను గురించి కొన్ని ప్రశ్నలు అడిగాడు.

“ఇది మహానగరం! కాని, మా డిటెక్టివ్ పని అంతా ఒక పంథాలో జాగ్రత్తగా నడుస్తుంది. మనకి మీ చెల్లెల్ని కనుక్కోటానికి రెండు మార్గాలున్నాయి. మనంవాటిలో ఒకమార్గాన్ని మొదట

మూలం: ఓ. హెన్రీ

అనువాదం: ‘శారద’

ప్రయత్నిద్దాం. అది సరే, మీ చెల్లెలు 52 ఏళ్ళదన్నారు కదూ?" అని అడిగాడు.

"ఆ...అంతే. కొంచెం ఇంచు మించు" అన్నాడు మీక్స్.

డిటెక్టివ్ పడమటికోస్తా ఆయన్ని ఒక పెద్ద పత్రిక ప్రకటనల డిపార్టుమెంటుకు తీసుకుపోయాడు. "వెంటనే 100మంది యువతులు-కోరస్ డ్యాన్సు పాట పార్టీకి కావాలి. కింది అడ్రసుకు వెంటనే అప్లికేషను పెట్టండి—బ్రాడ్వే న్యూయార్కు." అన్న ప్రకటనను ఆయన మీక్స్ చేత ఆ పత్రిక కిప్పించాడు.

మీక్స్ నిర్ఘాంతపోయాడు. "అరే! నాచెల్లెలు ఏదో కాయకష్టం చేసుకుంటూ బతికే పెద్ద ముండ. దానికీ ఈ ప్రకటనకీ ఏమిటి సంబంధం? ఆమెను కనుక్కోటానికి ఇదెట్లా తోడ్పడుతుంది?" అని అడిగాడు ఆశ్చర్యంతో.

"మంచిది అనోక ప్లానులే. నీకున్యూయార్కంటే ఏమిటో తెలీదు. ఇటుచూడు. నా ఈ ప్లానులో నీకు నమ్మకం లేకపోతే, నీకుచెప్పిన రెండవ మార్గం ఆలోచిద్దాం. అయితే అది చాలా ఖర్చుతోగూడినపని!" అన్నాడు ఉత్సాహంతో.

"ఖర్చుకేమాత్రం జంకవద్దు. దాన్ని ప్రయత్నించిచూద్దాం" అన్నాడు మీక్స్.

డిటెక్టివ్ మీక్సును తిరిగి హోటలుకి తీసుకెళ్ళాడు. అక్కడ వెళ్ళగానే, "రెండు పడక గదుల్ని ఒక పెద్దగదిని మనకోసం రిజర్వు చేయించండి ముందు." అని సలహా యిచ్చాడు.

"సరే. ఇక మనం పైకి వెళ్దాం" అంటూ మేడమీదికి దారితీశాడు. వాళ్ళకి మంచి ఖరీదుగల ఒకభాగం ప్రత్యేకించ బడింది. మీక్స్ కిదంతా గందరగోళంగావుంది. డిటెక్టివ్ ఒక వెల్వెట్ కుర్చీలో కూర్చుని, చుట్టవెలిగిస్తూ, "నేను చెప్పటం మరిచిపోయానండి. మీరు ఈ గదుల్ని ఒక నెలరోజులపాటు అద్దెకి తీసుకుంటే మనకి డబ్బుచాలా కాలం కలిసివస్తుంది" అన్నాడు.

"నెలరోజులా!" చాలా ఆశ్చర్యంతో అన్నాడు మీక్స్ "ఏమిటి మీ వుద్దేశం?"

"అదొకరకం వ్యవహారం. దాన్ని సరిగ్గా నడపటానికి కనీసం ఒక నెలరోజులు పడ్తుంది. నేను ముందు చెప్పాను-అది కొంచెం వ్యయంతో కూడినపని అని! మనం వసంతకాలం ప్రవేశించే వరకు వేచివుండాలి. అప్పటికి సిటీడైరక్టరీ కొత్తది వెలువడుతుంది. అందులో మూడొంతులు, బహుశా, మీచెల్లెలు అడ్రసూ అదీ వుండవచ్చు"

అంతే, వెంటనే మీక్స్ ఆ డిటెక్టివ్ బాధ వొదిలించుకుని బయటపడ్డాడు. మరుసటిరోజు ఎవరో-ఆయన్ని-న్యూయార్కులో పేరుప్రసిద్ధులున్న గొప్ప ప్రయివేట్ డిటెక్టివ్ షాంరాక్ జోన్సు అన్న ఆయనదగ్గిరకి పొమ్మని సలహా యిచ్చారు. ఆయన అద్భుతంగా నేరాల్ని రహస్యాల్ని ఛేదించగలడు. కాని ఆయన ఫీజులు మాత్రం చాలా ఎక్కువ.

మీక్స్ ఆ గొప్పడిటెక్టివ్ గది బయట రెండు గంటలు తపస్సుచేశాక లోపలికివెళ్ళి ఆయన్ని కలుసుకున్నాడు. డిటెక్టివ్ ఒక దానిమ్మపండు రంగు డ్రెస్సింగ్ గౌను తొడుక్కుని ఒకదంతపు చదరంగం బల్లముందు కూర్చుని వున్నాడు. ఆయనముందు ఒకపత్రిక పేజీలు తెరిచిపడివుంది. ఆయన "ఏదో" రహస్యాన్ని ఛేదించటంలో నిమగ్నమై వున్నాడు. ఆయన పల్చని కోల మొహం, కాంతివంతమైన కళ్లు, ఆయన మాటలకున్న విలువా వర్ణనాతీతం. మీక్స్ తనసంగతంతా ఆయనకి నివేదించాడు. "నా ఫీజు- ఈకేసులో నేను జయంపొందే పక్షంలో 500 డాలర్లు" అన్నాడు షాంరాక్ జోన్సు.

మీక్స్ తన అంగీకారాన్ని సూచించాడు.

"నేను మీకేసు తీసుకుంటున్నాను" అన్నాడు డిటెక్టివ్ చివరికి. "ఇటు చూడండి. ఈ నగరంలో మాయమైపోయేవాళ్ళది నాకో సమస్యఅయింది. ఇట్లాంటికేసు ఒక్కటి నాకు బాగా జ్ఞాపకం వుంది. ఒక సంవత్సరంక్రితం క్లార్కు అనే ఇంటిపేరుగల ఓ కుటుంబం కుటుంబం అకస్మాత్తుగా మాయమై పోయింది. ఆ రహస్యాన్ని ఛేదించటానికి, ఒక్క ఆధారంకోసం వాళ్లు అదివరకు నివసించిన ఇంటిని దాదాపు రెండునెలలపాటు కాపలా కాశాను. ఆ తర్వాత ఒక్కరోజున నాకో ఉపాయం తట్టింది. ఒకపాలవాడు, కూరలమ్మే కుర్రవాడు రోజూ తమ సామాగ్రితో లోపవేపునవున్న ఒకభాగంలోకి వెళ్ళటం కని-

పెట్టాను. అంతే—సంగతి తేలిపోయింది. ఈ కుటుంబంవాళ్లు అదివరకున్న భాగం ఖాళీచేసి వెనకవున్న భాగంలోకిమారి తమ ఇంటిపేరును 'రాల్కు' అని మార్చుకున్నారు అని తేలింది." అన్నాడు విజయగర్వంతోటి.

షాంరాక్ జోన్సూ, మాక్సూ లోగడ మిసస్ మేరీస్నైడర్ నివసించిన ఇరుకొంపలోకి చేరుకున్నారు. డిటెక్టివ్ కోరినమీద ఆమె నివసించిన గదిలోకి వెళ్ళారిద్దరు. ఆవిడ వెళ్ళిపోయినదగ్గర నించీ ఆ గదిలోకి మరెవ్వరూ కాపురానికి రాకపోవటం అది ఇంకా అట్లాగే వుంది.

ఆ గది ఇరుకుగా, చీకటిగా, ఏమంత సామాన్లూ లేకండా, చీదగా మురికిగా వుంది. మాక్సు నిరాశగా ఓ విరిగిపోయిన కుర్చీలో కూలబడ్డాడు. డిటెక్టివ్ గోడల్ని, విరిగిపోయిన కొయ్య సామాన్లనీ, నేలనీ, ఆధారాలకోసం వెతకసాగాడు.

అరగంట తర్వాత జోన్సు కొన్ని ఉపయోగం లేని వసువుల్ని వెలికి బయటికి తీశాడు—ఒక చవకబారు తలపిన్ను, చినిగిపోయిన ఓ డ్రామా కార్యక్రమం కాగితం ముక్క, ఒక చినిగిపోయిన అట్టముక్కమీద ఎడంవేపు-సి. 12 అక్షరాలు ఉన్నవి-ఇవి ఆ వస్తువులు.

షాంరాక్ జోన్సు దీపందగ్గిర వున్న ఒక కిటికీకి ఆనుకుని కాసేపు ఏదో తీవ్రంగా ఆలోచిస్తున్నట్టు తన తెలివితేటలు వుట్టిపడుతున్న మొహాన్ని ప్రదర్శిస్తూ నిలబడ్డాడు. చివరికి, అతి ఉత్సాహంగా మాక్సుతో ఇలా అన్నాడు. "సమస్య పరిష్కరింపబడింది. రండి వెళ్దాం" అంటూ ఆయన మాక్సుతో ఇంకా ఇలా ఉదహరించాడు. "నేను ఇప్పుడు సరాసరి మీ చెల్లెలు ఎక్కడ వుందో అక్కడికి తీసుకెళ్తాను రండి. ఆమె క్షేమాన్ని గురించి మీరేమీ భయపడనవసరంలేదు. ఆమె కులాసాగా జీవించటానికి తగినంత ధనంతోనే ఉందని నమ్మండి."

మాక్సుకి సంతోషం ఆశ్చర్యం ఒక్కసారి కలిగాయి. "అరరే! మీకు ఎలా కనుక్కోగలిగారు?" అన్నాడాయన, జోన్సును పొగిడే స్వరంలో. షాంరాక్ జోన్సుకి ఉన్న ఒక్క బలహీనత ఏమిటంటే, ఎవరన్నా తనని పొగడాలి, ఇక ఆయన తన పనితనంగురించీ, తన పద్ధతులు గురించి అదే పనిగా వాగేస్తాడు.

"మీ చెల్లెలు, ఈ నగరంలో ప్రస్తుతం ఎక్కడికెళ్ళిందో ఊహించాను" అంటూ తనకి దొరికిన ఆధారాల్ని బల్లమీద పరిచి ఇంకా చెప్పసాగాడు. "ఇటు చూడండి ఈ తల పిన్నును! ఆమె ఆమె 'బ్రూక్లిన్'కి వెళ్ళిందన్న మాటని ఇది అబద్ధం చేస్తోంది. ఒక హాట్‌పిన్ లేకండా ఏ ఆడది కూడా కారెక్కి బ్రూక్లిన్ వెళ్లటానికి ఈ రోజుల సాహసించదు. అందుకని ఆ వుద్దేశాన్ని వొదిలేద్దాం. ఆమె "హార్లెం" నగరానికి వెళ్ళివుండదనే మాట కూడా ఖాయమే. ఎందుకంటారా, ఇదిగో ఈ తలుపు వెనక గోడలకి రెండు మేకులు కొట్టివున్నాయి. ఒక మేకుకి ఆమె టోపీనీ, రెండవదానికి శాలువనీ తగిలించేదనేది నిజం. ఈ శాలువ తగిలించే మేకు బరువుకే కాబోలు కాస్త బాగా వంగి ఈ గోడ పూతని వొలిపిచేసింది, కనపడుతుంది చూడండి... కాబట్టి ఆ శాలువ మేకు కిందకి వొంగి వుండటం వల్ల, ఏమాత్రం కొంచెపాటి చినిగివుండదని వూహించుకోవచ్చు ఇటువంటి చక్కని శాలువగప్పుకుని ఆమె హార్లెం రైలుకి వెళ్ళిందిఅనటం భావ్యం కాదు. కనుక ఆ వుద్దేశాన్ని వొదులుకుందాం.

"కనక, ఆమె అట్టే దూరం వెళ్ళివుండదనేది నా ఉద్దేశం. ఇదిగో ఈ అట్టముక్కమీద ఏముంది? C అనే అక్షరం—ఎడమపక్క 12 అనేది వున్నాయి. వాటికి ఏమిటి అర్థం? 12వ అవెన్యూ, C అనేది, మీ చెల్లెలి ఆర్థిక స్థితికి ఏమాత్రం సరిపోని ఒక పెద్ద హోటలు అని. ఆ తర్వాత ఈ డ్రామా ప్రోగ్రాం కాయితం వుంది చూడండి. దానిలో ఉన్న ఆధారం ఏమిటో తెలుసా! ఇట్లాంటి మీకు సామాన్యంగా అర్థం కావులే. మాబోటివాళ్ళకే ఇట్లాంటి చిన్న చిన్న విషయాలలో వున్న పెద్దపెద్ద రహస్యాలు బోధపడ్తాయి. మీరు మీ చెల్లెలు ఇళ్లు ఊడ్చి బాగుచేసే పనిమనిషి అని చెప్పారు జ్ఞాపకంలో వుందా? ఆవిడ బహుశా, పెద్ద ఆఫీసులు, ఆఫీ ఊడ్చి బాగుచేస్తూ వుండివుండవచ్చు. లేదా, ఆమె ఏదైనా ఒక థియేటర్‌లో ఆమె ఈ పని చేస్తూవుండవచ్చు. సామాన్యంగా పెద్దపెద్ద

ఖరీదుగల నగలూ అవీ ఎక్కడ జారిపోతూ వుంటాయి. అట్లాంటివి థియేటర్లలోనే ఎక్కువగా పోతాయన్నది నిర్వివాదాంశం. ఇదిగో ఈ ప్రోగ్రాం కాయితంవంక చూడండి. దీనిలో వున్న ఈ గుండ్రటి గుర్తు ఏమని నిరూపిస్తుంది? ఆమెకి బహుశా చాలా ఖరీదుగల ఉంగరం దొరికింది. దాన్ని ఆమె ఈ కాగితంలో పొట్లం కట్టుకునివచ్చి వుంటుంది అనికదా? దాన్ని ఆమె మరుచటిరోజే అమ్మేసివుంటుంది. ఆవచ్చినడబ్బు చాలా ఎక్కువ అని వేరే చెప్పాలా? వెంటనే ఆమె ఏం చేస్తుంది? ఇట్లాంటి దరిద్రపు ప్రదేశం నించి, బాగావున్న మరొక అందమైన చోటికి మారివుంటుంది. కాగా నావూహప్రకారం ఆమె ప్రస్తుతం 12 అవెన్యూ నంబర్‌లో వుండటంలో ఆశ్చర్యమేమీలేదనేది నా సారాంశం" అన్నాడు డిటెక్టివ్; విజయగర్వంతో గూడిన చిరునవ్వుతో తన ఆధారాల కథను ఉదహరించి.

మీక్స్ ఆశ్చర్యం వర్ణనాతీతం. వెంటనే వారిద్దరూ 12 అవెన్యూ ఇంటికి వెళ్ళారు. 12వ అవెన్యూల నంబరు ఇల్లు పెద్ద ఇటుకరాతి కట్టడం. గౌరవనీయమైన మనుషులు నివసించే ప్రదేశం అది. ఇద్దరూ ఇంటిముందున్న కాలింగ్ బెల్‌ని మోగించారు. ఆ తర్వాత అక్కడ విచారించగా తేలిన సారాంశం ఏమిటంటే ఆ ఇంట్లో ఆరునెల్లనించీ ఎవరూ కాపురం వుండటంలేదనీ, మిసెస్ స్నైడర్ అన్న పేరుగలవాళ్ళెవరూ అక్కడ లేరని!

తిరిగి వాళ్ళిద్దరూ రోడ్డుమీదికి రాగానే, మీక్స్ తన చెల్లెలు గదినించి దొరికిన వస్తువుల్ని ఒకసారి చూసాడు.

"నేను ఒక డిటెక్టివ్‌నిగాదనుకోండి" అంటూ ఆయన థియేటర్ ప్రోగ్రాం కాయితాన్ని ఆ గొప్ప డిటెక్టివ్ మొహందగ్గిరపెట్టి చూపిస్తూ, "ఈ కాయితంలో కట్టింది ఉంగరంకాదు, పాడూ కాదు, పెప్పరెంటో చాక్లెట్టో! ఈ అట్ట ముక్కమీది అక్షరాలేమిటి? 12వ సీటులవరస, ఎడంవేపు అది ఒక నాటకశాల టిక్కెట్టు అనిపిస్తోంది నాకు" అన్నాడు.

షాంరాక్ జోన్సు ఏదో కాసేపు దురాలోచనచేసి, "మీరు, ఇక—జగ్గిన్సు అన్న ఆయనతో కలిసి మాట్లాడితే ఉపయోగం వుంటుంది" అన్నాడు.

"ఈ జగ్గిన్సు ఎవరు స్వామీ?" అని అడిగాడు మీక్సు.

"జగ్గిన్సు—ఇంకో తరహా డిటెక్టివ్ లెండి. గొప్పవాడు, ఆయన లోగడ చాలా చిక్కయిన కొన్ని కేసుల్ని సులభంగా పరిష్కరించివున్నాడు. నేను మిమ్మల్ని ఆయన దగ్గిరికి తీసుకెళ్తారండి" అన్నాడు షాంరాక్ జోన్సు.

వీళ్ళిద్దరూ జగ్గిన్సు దగ్గిరకి వెళ్ళారు. ఆయన చిన్నమనిషి, ఏదో బూర్జువాయిజంమీద ఓ పుస్తకం చదువుతూ కూర్చున్నాడు. ఇద్దరు విభిన్నపంథాలుకల గొప్ప డిటెక్టివ్‌లు సంతోషంగా కరస్పర్శ చేసుకున్నాక షాంరాక్ జోన్సు మీక్సును జగ్గిన్సుకు పరిచయం చేసాడు.

జగ్గిన్సు ఇంకా పుస్తకంచదువుతూనే. "యథార్థాన్ని స్పష్టంగాచెప్పండి"అన్నాడు మీక్సుతో. మీక్సు తనగోడవంతా చెప్పాక, జగ్గిన్సు పుస్తకం మూసి, ఇలా అన్నాడు. "మీ చెల్లెలికి, 52 ఏళ్ళ వయస్సని, అతి బీదరాలైన విధవని, ఇళ్లువాకిళ్లు శుభ్రపరిచేపనిచేస్తూ పొట్టపోసుకునేదనీ, చాలా మామూలు వర్ఛస్సు గలదని ఆమె ముక్కుకు ఎడంవేపు ఓ పుట్టుమచ్చ వుందనీగాదూ మీరు చెప్పటం?"అని అడిగాడు.

"అంతే— అది సరైన వర్ణన!" అన్నాడు మీక్స్.

జగ్గిన్స టోపీపెట్టుకుని బయిల్దేరుతూ, "పదిహేను నిమిషాలలో ఆమె అడ్రసును నేను తెలుసుకునివస్తాను"అంటూ బయటికివెళ్ళాడు.

షాంరాక్‌జోన్సు మొహం వివర్ణమైంది. కాని ఆయన బలవంతంగా మొహంమీదికి ఓ చిరునవ్వును తెప్పించుకున్నాడు. ఆయన అన్నప్రకారమే జగ్గిన్సు 15 నిమిషాలలో తిరిగివచ్చాడు చేతిలో ఒక కాయితంముక్క పట్టుకుని.

"మీచెల్లెలు, ఇక్కడకు దగ్గిరలో 122 చిల్టన్ వీధిలో ఉన్న ఇంటి లోభాగంలో నివసిస్తోంది. మీరు వెంటనే వెళ్ళి ఆమెను కలుసుకుని ఇక్కడకు రండి. మీరు వచ్చేదాకా జోన్సు మీకోసం కనిపెట్టుకుని ఇక్కడే వుంటూ రనుకుంటాను" అన్నాడు జగ్గన్సు మీక్సుతో.

మిాస్స ఆ అడ్రసుకుపరిగెత్తికెళ్ళి మళ్ళీ ఇరవై నిమిషాలలో ఉత్సాహంగా తిరిగివచ్చాడు. "ఆమె అక్కడవున్నది—కులాసాగా! దయచేసి మా ఫీజెంతో చెప్పండి" అని అడిగాడు మిాస్స జగ్గిన్సును.

"రెండు డాలర్లివ్వండి చాలు!" అన్నాడు జగ్గిన్సు. మిాస్స ఫీజు చెల్లించి వెళ్ళాక పాంరాక్ జోన్సు టోపీ చేతపట్టుకుని నుంచుని జగ్గిన్సును ఇలా ప్రశ్నించాడు. "మీకేమీ శ్రమలేకపోతే— ఏమీ అభ్యంతరంలేకపోతే..."

"ఎబ్బే—ఏమీ అభ్యంతరంలేదు. నేను దీన్ని ఎలా కనుక్కోగలిగానో చెబుతాను వినండి. మీరు విన్నారుగా మిసెస్ స్నైడర్ వర్ణనను? తను వారంవారం చెల్లించాల్సిన అద్దెలు వగైరాలు ఇవ్వలేక బాధపడే ఒక బీద మధ్యవయస్కురాలైన స్త్రీనిగదా ఆ వర్ణన నిరూపిస్తున్నది? అట్లాంటి మనుషులు ఎక్కువగా నివసించే ఈ దేశంలోకల్లా పెద్దదయిన ఒక ఫ్యాక్టరీ ఈ ప్రాంతంలోనే ఉంది తెలుసా? అక్కడికి సరాసరి వెళ్ళి, ఈమె పేరు ఉదహరిస్తూ విచారించాను. అక్కడ బట్వాడా పుస్తకాలలో ఈమె అడ్రస్ దొరికింది. అంతే!" అన్నాడు.

---

క థా ని క

# వయోజన విద్యాశిబిరం

అవసరాల రామకృష్ణారావు

"గ్రామ పెద్దలారా! మేమొక మహాకార్యాన్ని తలపెట్టి ఇక్కడకొచ్చాం!"

"అలాగా, సొప్పు! సొప్పు!" నోటిలో చుట్ట తీసి తుబుక్కుని పక్కనే ఉమ్మి మునిగాళ్ళ మీద కూర్చుని అడిగాడో కాపు.

"తప్పురా తలుపులు మావా! ఆర్ని కడకంటు సెప్పనీ-మజ్జెలో నువ్వేటి?" అని విసుక్కుంది పక్కనున్న పడుచుపిల్ల. ఊరిమధ్య నూకాలమ్మ గుడిపక్క రావిచెట్టుక్రింద ఆ పల్లెటూరు పెద్దా, చిన్నా అందరూ పోగై, కొత్తగా వచ్చినవారిని వింతగా చూస్తూ, వారి కబుర్లు తమాషాగా వింటున్నారు.

"సోదరులారా, మనం చాలా విచారకరమైన పరిస్థితిలో ఉన్నాం. లోకంలో ఎక్కడేం జరుగుతోందో మనకి తెలీదు-దీనికి కారణం మనకి అక్షరజ్ఞానం లేకపోడమే. మనకి ఓ ఉత్తరం ముక్క రాయడం రాదు. ఓ దరఖాస్తు పెట్టడం రాదు, ఆఖరికి సంతకం చెయ్యడమేనా రాదు. ఇలా నూతిలో కప్పలా జీవితం వెళ్ళబుచ్చడం మీకు విచారకరంగా లేదా? ఇతర దేశాలతో పోల్చిచూస్తే - మనదేశంలో చదువుకున్నవాళ్లు నూటికి... నూటికి ...అబ్బా ...నూటికి...యెంతెంత మేష్టారూ?" విద్యార్థులందరూ కష్టపడి నవ్వకుండావున్నారు. లెక్చరరుకి నిజంగా కోపమే వచ్చింది.

"అన్నిటికీ నేనూ ఉన్నానంటూ తయారవుతావ్, నీకు జనరల్ నాలెడ్జి అయినా సరిగ్గా లేదోయ్ బుచ్చిరెడ్డీ! నువ్వు కంటిన్యూ చెయ్ రాధాక్రిష్ణా!"

"నాకుమాత్రం ఆ 'ఫిగర్' సరిగ్గా ఏం తెలుసునండి మేష్టారూ?-సరే విన్నారా మహాజనులారా! మా సోదర విద్యార్థి చెప్పిందీ? మన దేశంలో అక్షరాస్యులు చాలా తక్కువ. కాబట్టి మన మందరం చదువుకోవాలి. చిన్న పిల్లలకి చదువు చెప్పడానికి చిన్నచిన్న బడులున్నాయి. కాని పెద్దవాళ్లు, మీకేవి? రోజూ పేపరు చదువుకుని ఏనాటి వార్తలు ఆనాడు తెలుసుకుంటూంటే ఎంత హాయిగా ఉంటుందీ?"

"రేడియో ఉండదిగా!" అన్నాడు చటుక్కున ఓ కుర్రాడు. దీనికేం జవాబు చెప్పాలో స్టూడెంటుకు తోచలేదు.

"రేడియో ... ఉంటే...ఉంటేమాత్రం... ఏం చెప్పను మేష్టారూ?" ఈసారి మిగతా విద్యార్థులు గొల్లున నవ్వేరు. లెక్చరరు లేచి